

**Sri Anumula Revanth Reddy**
Hon'ble Chief Minister, Govt. of Telangana



**Shri Jishnu Dev Varma**
Hon'ble Governor of Telangana & Chancellor, SKLTGHU



**Sri Tummala Nageswara Rao**
Hon'ble Minister for Agriculture, Marketing,
Co-operation and Handlooms & Textiles,
Govt. of Telangana

SKLTGHU

*Cultivating Ideas for Sustainable Future...*

# SRI KONDA LAXMAN TELANGANA HORTICULTURAL UNIVERSITY

# 2026 CALENDAR




Administrative office, Mulugu (V&M), Siddipet District - 502279, Telangana

# Sri Konda Laxman Telangana Horticultural University

Administrative office, Mulugu (V&M), Siddipet District - 502279, Telangana.




Popular very sweet sapota variety (Chikoo) - Kalipatti



Sri A. Revanth Reddy, Hon'ble Chief Minister of Telangan releasing document on Perspective Plan for Horticulture in Telangana -2035

## జనవరి 2026 JANUARY

| Sun ఆది | Mon సోమ | Tue మంగళ | Wed బుధ | Thu గురు | Fri శుక్ర | Sat శని |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 |

**FEBRUARY 2026**

| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |

### HOLIDAYS

**General Holidays**

- 14 Bhogi
- 15 Sankranti / Pongal
- 26 Republic Day

**Optional Holidays**

- 01 New Year Day
- 03 Birthday of Hazrath Ali (R.A)
- 16 Kanuma
- 17 Shab-E-Meraj
- 23 Sri Panchami

## ఈ నెలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు

- సపోటాలో కాయ అభివృద్ధి చెందే దశలో పొటాషియం నైట్రేట్‌ను లీటరు నీటికి 10 గ్రా. చొప్పున కలిపి పిచికారి చేయాలి. అదే విధంగా కాయ తొలుచు పురుగు నివారణకు స్పైనోసాడ్ @ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మామిడి లో పచ్చిపూత దశ / పూత వికసించే దశలో ఆశించే రసం పీల్చే పురుగుల నివారణకు వేప నూనె @ 5 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ. లేదా ల్యాంబ్డ సైహ్యాలోత్రిన్ 1 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- మామిడి తోటలలో ఫలధీకరణ పెంచేందుకు ఎకరాకు 4-5 తేనెటీగల పెట్టెలను అమర్చుకోవాలి.
- మామిడి లో బూడిద తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకం @ 3 గ్రా. లేదా హెక్సకొనజోల్ @ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- డ్రాగన్ ఫ్రూట్ తోటలలో ప్రతి మొక్కకు 200 గ్రా. నత్రజని, 250 గ్రా. భాస్వరం మరియు 150 గ్రా. పొటాష్ ఇచ్చే ఎరువులు వేయాలి.
- బత్తాయి అంటు కట్టిన మొక్కలపై కనిపించే పువ్వులను తొలగించాలి. బూజు తెగులు, దోమల నివారణకు నీటిలో కరిగే గంధకం (80% WP) @ 3 గ్రాములు + ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయల పంటలలో కనిపించే ఆకు మచ్చ తెగులు నివారణకు కార్బెండజిమ్ 12% + మ్యాంకోజెబ్ 63% WP మిశ్రమాన్ని లీటరు నీటికి 2 గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలి.
- మునగ పంటలో ఆకు తొలుచు పురుగు నివారణకు స్పైనోసాడ్ 45 SC @ 0.3 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయల పంటలను ఆశించే రసం పీల్చు పురుగుల పై నిఘా కోసం పసుపు రంగు, నీలి రంగు జిగురు అట్టలు అమర్చాలి. ఫిప్రొనిల్ 5% SC మందును లీటరు నీటికి 2 మి.లీ. చొప్పున కలిపి పిచికారి చేయాలి.
- చామంతి, బంతి పూల నాణ్యతకు మరియు గులాబిలో సూక్ష్మధాతు పోషక లోపాల నివారణకు 5 గ్రా. సూక్ష్మపోషక మిశ్రమం మరియు పొటాషియం నైట్రేట్ (13-0-45) @ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

# Sri Konda Laxman Telangana Horticultural University

Administrative office, Mulugu (V&M), Siddipet District - 502279, Telangana.



Mango at flowering stage



Presentation of award to best scientist on 11th SKLTGHU Foundation Day

## ఫిబ్రవరి 2026 FEBRUARY

| Sun ఆది | Mon సోమ | Tue మంగళ | Wed బుధ | Thu గురు | Fri శుక్ర | Sat శని |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |

**MARCH 2026**

| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| 29 | 30 | 31 | | | | |

### HOLIDAYS

**General Holidays**

15 Maha Shivarathri

**Optional Holidays**

04 Shab-E-Barat

## ఈ నెలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు

- మామిడిలో పూత మరియు పిందె రాలడాన్ని నియంత్రించడానికి ప్లానోఫిక్స్ @ 4.5 మి.లీ. 25 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మామిడి లో 10 సంవత్సరాల వయసు పైబడిన తోటలలో పైపాటుగా ఎరువులు వేయాలి. ప్రతి చెట్టుకు 500 గ్రా. యూరియాతో పాటు 2000 గ్రా. సింగిల్ సూపర్ ఫాస్పేట్, 500 గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ కలిపి వేయాలి.
- మామిడి చెట్లకు ప్రతి రోజు 3 గంటల పాటు బిందు సేద్యం ద్వారా నీటిని అందించాలి.
- మామిడిలో తేనెమంచు పురుగులు, తామర పురుగులు మరియు లద్దె పురుగుల నివారణకు థయోమిథాక్సమ్ 5% SG 0.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ఆకు కూరలు, కాయగూర పంటలలో అధిక దిగుబడుల కోసం ఒక లీటరు నీటిలో 20 గ్రాముల యూరియా కలిపి పిచికారి చేయాలి .
- తీగజాతి కూరగాయలలో అధిక దిగుబడుల కోసం విత్తిన 25-30 రోజుల సమయంలో డైసోడియం ఆక్టాబోరేట్ (బోరాక్స్) @ 1.5 - 2.0 గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- బహు వార్షిక మునగ పంటలో ప్రతిచెట్టుకు 100 గ్రాముల యూరియా, 150 గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలి.
- ఉల్లి నారు నాటిన 48-72 గంటల లోపు పెండిమిథాలిన్ 38.7% CS మందును ఎకరానికి 700 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.
- వంకాయ పంటను ఆశించే కొమ్మ మరియు కాయ తొలుచు పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5% SC 4 గ్రా. లేదా స్పైనోసాడ్ 45% SC 3 గ్రా. 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.
- తీగ జాతి కూరగాయాలలో కనిపించే పెంకు పురుగుల నివారణకు లీటరు నీటిలో 5 మి.లీ.వేపనూనె లేదా 3 గ్రా. థయోడికార్బ్ 75% WP కలిపి పిచికారి చేయాలి.
- చామంతిలో వారం రోజుల వ్యవధిలో పొటాషియం నైట్రేట్ 4 గ్రా. మరియు సూక్ష్మపోషక మిశ్రమం 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మల్లె పూల మొగ్గలను తొలిచే పురుగు నివారణకు 3 మి.లీ. వేపనూనె (10000 ppm) లేదా 2 మి.లీ. మలాథియాన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

# Sri Konda Laxman Telangana Horticultural University

Administrative office, Mulugu (V&M), Siddipet District - 502279, Telangana.




Popular high yielding Tomato variety - Arka Vikas



25th Annual Group Meeting of AICRP on Tuber crops at COH, Rajendranagar

## మార్చి 2026 MARCH

| Sun ఆది | Mon సోమ | Tue మంగళ | Wed బుధ | Thu గురు | Fri శుక్ర | Sat శని |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| 29 | 30 | 31 | | | | |

**APRIL 2026**

| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | | |

### HOLIDAYS

**General Holidays**

- 03 Holi
- 19 Ugadi
- 21 Eid-Ul-Fitar (Ramzan)
- 22 Following Day of Ramzan
- 27 Sri Rama Navami

**Optional Holidays**

- 10 Shahadat Hzt Ali (R.A.)
- 13 Juma-Atul-Wada
- 17 Shab-E-Qader
- 31 Mahaveer Jayanthi

## ఈ నెలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు

- టమాట పంటలో పూత రాలిపోకుండా ఉండేందుకు నాఫ్తలీన్ అసిటిక్ ఆమ్లం (NAA) 1 మి.లీ. 4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. అదేవిధంగా, కాయ పగుళ్ళు రాకుండా ఉండేందుకు డై సోడియం ఆక్టా బోరెట్ 1.5 – 2.0 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయల పంటల్లో కనిపించే రసం పీల్చే పురుగుల నివారణకు అసిటామిప్రిడ్ 20% SP 0.3 గ్రా. లేదా ఫిప్రొనిల్ 5% SC 2.0 మి.లీ. లీటరు నీటికి పిచికారి చేయాలి.
- బెండ పంటలో మొజాయిక్ తెగులు వ్యాప్తిజేసే తెల్ల దోమ నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 17.8 SL 3 మి.లీ. 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- మామిడి పంటను ఆశించే పక్షికన్ను తెగులు నివారణకు కార్బెండజిమ్ 50% WP 1 గ్రా. లేదా మ్యాంకొజెబ్ 75% WP 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- జామ తోటల్లో నీరు పెట్టడం ఆపాలి. అకాల వర్షాల వలన పూత వచ్చినట్లయితే పూత తీసి వేయాలి.
- బత్తాయి పంటలో పైపాటుగా ప్రతి మొక్కకు యూరియా 50 గ్రాములు, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 125 గ్రాములు మరియు మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 40 గ్రాములు 3 వ ధపాగా వేయాలి.
- నిమ్మ పంటలో ప్రతి మొక్కకు 100 గ్రా. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 150 గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 3వ ధఫాగా అందించాలి. అదే విధంగా సూక్ష్మ పోషక మిశ్రమాన్ని 5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- గైలార్డియా పూలతోటలో నాణ్యమైన పువ్వుల కోసం వారానికి 13-0-45 @ 4 గ్రా. లీటరు నీటికి మరియు సూక్ష్మపోషక మిశ్రమాన్ని @ 5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నేలసంపంగిలో సూక్ష్మ పోషక మిశ్రమం లీటరు నీటికి 5 గ్రా. చొప్పున కలిపి పిచికారి చేయాలి.
- ఆశ్వగంధ విత్తనాలు విత్తే ముందు కిలో విత్తనానికి 3 గ్రా. మ్యాంకొజెబ్ తో విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.

# Sri Konda Laxman Telangana Horticultural University

Administrative office, Mulugu (V&M), Siddipet District - 502279, Telangana.



Inter cropping of turmeric with coconut




Hon'ble Minister for Agriculture, Sri T. Nageswara Rao Inaugurating Akshaya dining hall at SKLTGHU, Mulugu

## ఏప్రిల్ 2026 APRIL

| Sun ఆది | Mon సోమ | Tue మంగళ | Wed బుధ | Thu గురు | Fri శుక్ర | Sat శని |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | | |

### MAY 2026

| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
|---|---|---|---|---|---|---|
| 31 | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |

### HOLIDAYS

**General Holidays**

03 Good Friday
05 Babu Jagjivan Ram's Birthday
14 Dr.B.R.Ambedkar's Birthday

**Optional Holidays**

14 Tamil New year's day
20 Basava Jayanthi

## ఈ నెలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు

- పసుపు మరియు అల్లం పంటలలో దుంప కుళ్ళు మరియు పొలుసు పురుగు రాకుండా మెటలాక్సిల్ + మాంకోజెబ్ మిశ్రమం 2.0 గ్రాములు మరియు ఇమిడాక్లోప్రిడ్ 1.0 మి.లీ. లీటరు నీటిలో కలిపి 45 నిమిషాలు ఉంచి విత్తన శుద్ధి చేయాలి.
- మామిడి లో తేనెమంచు పురుగు నివారణకు 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ 17.8 SL లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మామిడి కోతకు 30 రోజుల ముందు డైఫెనకోనజోల్ 25% EC లీటరు నీటికి 0.5 మి.లీ. చొప్పున పిచికారి చేసినట్లైతే, కోత అనంతరం ఆశించే తెగుళ్లను అరికట్టవచ్చు.
- మామిడిలో పండ్ల సంచులు తొడగని సందర్భంలో పండు ఈగ నియంత్రణ కోసం ఎకరాకు 10-12 ఫెరమోన్ ట్రాప్‌లు (లింగాకర్షక బుట్టలు) ఏర్పాటు చేయాలి.
- డ్రాగన్ ఫ్రూట్ లో అకాల వర్షాల వల్ల వచ్చిన పూతను తీసివేయాలి. అధిక ఉష్ణోగ్రతల నుండి ఉపశమనం కోసం ఎకరానికి 25 కిలోల కెయోలిన్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- టమాట, వంకాయ పంటల్లో పూత, కాత రాలి పోకుండా ఉండేందుకు నాఫ్థలీన్ ఆసిటిక్ ఆమ్లం 1 మి.లీ. 4.5 లీటర్లలో కలిపి పూత మరియు పిందె దశలల్లో పిచికారి చేయాలి.
- కూరగాయుల పంటల్లో రసం పీల్చే పురుగుల నివారణకు 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ 17.8 SL లేదా 2 మి.లీ. ఫిప్రొనిల్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయ పంటల్లో అధిక వేడి నుండి ఉపశమనం కోసం 2 శాతం (లీటరు నీటికి 20 (గ్రా.) యురియా లేదా 0.5 శాతం పొటాషియం నైట్రేట్ (లీటరు నీటికి 5 (గ్రా.) పిచికారి చేయాలి.
- బంతి పూత దశలో లీటరు నీటికి 4 గ్రా. పొటాషియం నైట్రేట్ మరియు 2 గ్రా. సూక్ష్మ పోషక మిశ్రమం కలిపి పిచికారి చేయలి.
- మల్లె తోటల్లో నేల స్వభావాన్ని బట్టి వారానికి రెండు, మూడు సార్లు నీటి తడులు ఇవ్వాలి.

# Sri Konda Laxman Telangana Horticultural University

Administrative office, Mulugu (V&M), Siddipet District - 502279, Telangana.



Fruit bagging technique in Mango for protection against Fruit fly, Black spot & Sun burn



Hon'ble Vice Chancellor, SKLTGHU presenting document on Perspective Plan for Horticulture in Telangana - 2035 to Hon'ble Governor of Telangana and Chancellor of SKLTGHU

## మే 2026 MAY

| Sun ఆది | Mon సోమ | Tue మంగళ | Wed బుధ | Thu గురు | Fri శుక్ర | Sat శని |
|---|---|---|---|---|---|---|
| 31 | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |

**JUNE 2026**

| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | | | | |

### HOLIDAYS

**General Holidays**

27 Eid-Ul-Azha (Bakrid)

**Optional Holidays**

01 Buddha Purnima

## ఈ నెలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు

- మామిడి కోత అనంతరం ఎగుమతి కొరకు తెగుళ్ళ నివారణకు 52 డిగ్రీల సెల్సియస్ వేడి నీటిలో 10 నిమిషాలు ఉంచి, తీసి ఆరబెట్టాలి.
- మామిడి కాయలను 500 ppm ఇథలిన్ లేదా 100 - 150 ppm ఇథెఫాన్ గ్యాస్ ఉపయోగించి మాగ పెట్టాలి.
- డ్రాగన్ ఫ్రూట్ పంటలో ప్రతి మొక్కకు 15-20 కిలోల పశువుల ఎరువు, 300-400 గ్రాముల చొప్పున నత్రజని, భాస్వరం, పొటాష్‌నిచ్చే ఎరువులను వేసుకోవాలి.
- కాయగూర పంటలలో 2% (లీటరు నీటికి 20 గ్రా.) యురియా ద్రావణం పిచికారి చేయాలి. సూక్ష్మ పోషక మిశ్రమం 5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- షేడ్ నెట్ కింద ఖరీఫ్ లో సాగు చేసే కాయగూర పంట విత్తనాలను నారుమడులలో లేదా ప్రొట్రేలలో విత్తుకోవాలి.
- చామంతిలో రసంపీల్చే పురుగుల నుండి సంరక్షణ కోసం వేపనూనె 5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- గులాబి మరియు మల్లె తోటల్లో నీటి తడులు ఇవ్వాలి.
- పసుపు మరియు అల్లం పంటల సాగుకు ఆఖరి దుక్కిలో 10 టన్నుల నల్లమట్టి, 8-10 టన్నుల బాగా చివికిన పశువుల ఎరువు 200 కిలోల వేప పిండి, 150 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 25 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలి.
- అల్లంలో అట్రజిన్ అనే కలుపు మందును ఎకరానికి 500 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి విత్తక ముందు గాని లేదా విత్తిన వెంటనే గాని భూమిపై పిచికారి చేసినట్లైతే కలుపు నివారించవచ్చు.
- ముదురు పామాయిల్ తోటలకు అధిక ఉష్ణోగ్రతల నుండి ఉపశమనం కోసం ఒక్కో చెట్టుకు 300-350 లీటర్ల నీటిని డ్రిప్ ద్వారా అందించాలి.
- పామాయిల్‌లో మొక్కలు నాటిన మూడు సంవత్సరాలలోపు వచ్చే మగ, ఆడ పూల గుత్తులను తీసివేయాలి.
- తులసి పంటను ఆకు కోసం సాగు చేస్తున్నపుడు ఎకరానికి 105 కిలోల యూరియా, 150 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 50 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులు వేసుకోవాలి.

# Sri Konda Laxman Telangana Horticultural University

Administrative office, Mulugu (V&M), Siddipet District - 502279, Telangana.



*Carissa carandas* (Karonda) - Hardy and drought tolerant live fence fruit crop




KVK mandal level Rythu Sadassu at Kunaram, Peddapalli Dist.

## జూన్ 2026 JUNE

| Sun ఆది | Mon సోమ | Tue మంగళ | Wed బుధ | Thu గురు | Fri శుక్ర | Sat శని |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | | | | |

**JULY 2026**

| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | 31 | |

### HOLIDAYS

**General Holidays**

26 Shahadat Imam Hussain (R.A) 10th Muharram

**Optional Holidays**

04 Eid-E-Ghadeer

25 9th Muharram (1446H)

## ఈ నెలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు

- కరోండాను ఏక పంటగా లేదా కంచె పంటగా సాగు చేస్తున్నప్పుడు, కాపుకు వచ్చిన మొక్కలకు 15 - 20 కిలోల పశువుల ఎరువును వేసుకోవాలి.
- జీలుగ (10 కి./ఎకరానికి) లేదా జనుమును (25 కి. /ఎకరానికి) పచ్చిరొట్ట పైరుగా పండ్ల తోటలైన మామిడి, సపోట, జామ, బత్తాయి మధ్య వేసి 45-50 రోజులలో భూమిలో కలియ దున్నాలి.
- 10 సంవత్సరాలపై బడిన ప్రతి మామిడి చెట్టు కు 40 కిలోల పశువుల ఎరువు, 1.5 కిలోల యూరియా, 40 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, ఒక కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేయాలి.
- వెలుతురు బాగా సోకేందుకు మామిడి చెట్లలో కొమ్మలను కొంత మేర కత్తిరించాలి.
- తెగులు సోకిన మరియు ఎండిన మామిడి కొమ్మలను కత్తిరించి, క్లోరిపైరిఫాస్ 5% EC 2 మి.లీ. మరియు కార్బెండజిమ్ 1 గ్రా. లీటరు నీటితో కలిపి చెట్టంతా తడిచేల పిచికారి చేయాలి.
- 5 సం. పై బడిన ప్రతి జామ చెట్టుకు ట్రైకోడెర్మ తో అభివృద్ధి చేసిన 30-40 కిలోల పశువుల ఎరువు, 500 గ్రా. యురియా, 625 గ్రా. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 425 గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలి.
- జామ తోటలో మెగ్నీషియం లోపం నివారణకు లీటరు నీటికి 2 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకోవాలి.
- 8 సం. పై బడిన సపోట తోటల్లో ప్రతి చెట్టుకు 880 గ్రా. యురియా, 1000 గ్రా. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 750 గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ మరియు 50 కిలోల పశువుల ఎరువు వేసుకోవాలి.
- డ్రాగన్ ఫ్రూట్ పంటలో పూతకు ముందు ప్రతి మొక్కకు 150 గ్రా. నత్రజని, 50 - 200 గ్రా. భాస్వరం, 100 గ్రా. పొటాష్ ఇచ్చే ఎరువులు వేసుకోవాలి.
- నెలరోజుల వయసు గల చామంతి కాండపు కత్తిరింపులను ప్రధాన పొలంలో నాటుకోవాలి.
- అల్లం పంటలో పైపాటుగా ఎకరానికి 26 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ జూన్ రెండవ పక్షం లో వేసుకోవాలి.



Popular juicy vitamin C rich Sweet Orange variety Sathgudi




Shri Jishnu Dev Varma, Hon'ble Governor of Telangana and Chancellor of SKLTGHU at IV Convocation of SKLTGHU

## జూలై 2026 JULY

| Sun ఆది | Mon సోమ | Tue మంగళ | Wed బుధ | Thu గురు | Fri శుక్ర | Sat శని |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | 31 | |

### AUGUST 2026

| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
|---|---|---|---|---|---|---|
| 30 | 31 | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |

### HOLIDAYS

**General Holidays**

**Optional Holidays**

16 Ratha Yathra

## ఈ నెలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు

- నిమ్మ తోటలో ఆకు ముడత నివారణకు ప్రొఫెనోఫాస్ EC 50% 1.5 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ద్రాక్ష పంటలో వేసవి కత్తిరింపుల తరువాత సైకోసిల్ (సిసిసి) అనే హార్మోనును 5 ఆకుల దశలో 5000 పిపియమ్, 12 ఆకుల దశలో 500 – 700 పిపియమ్ మరియు 15 ఆకుల దశలో 500–100 పిపియమ్ పిచికారి చేయాలి.
- జామ తోటల్లో పక్షికన్ను తెగులు నివారణకు కార్బెండజిమ్ @ 1 గ్రా. లేదా మాంకోజెబ్ @ 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మామిడి మరియు సపోట తోటలను ఆశించే ఆకు గూడు కట్టు పురుగు గూళ్లను వెదురు కట్టెల సహాయంతో తీసివేయాలి.
- మామిడిని ఆశించే బ్యాక్టీరియా ఆకుమచ్చ నివారణకు 10 లీటర్ల నీటికి 6 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ మరియు 30 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ 50% WP చొప్పున కలిపి 10 రోజుల వ్యవధి లో 2–3 సార్లు పిచికారి చేయాలి.
- జామలో తెల్లదోమ ఉధృతి నివారణకు పసుపు రంగు జిగురు అట్టలను ఎకరానికి 10–12 చొప్పున అమర్చుకోవాలి. అదేవిధంగా, పిండి పురుగు నివారణకు లీటరు నీటికి 1.5 గ్రా. అసిఫేట్ 75% SP కలిపి పిచికారి చేయాలి. కాయ తొలుచు పురుగు నివారణకు లీటరు నీటికి 0.5 మి.లీ. స్పైనోసాడ్ 45% SC కలిపి పిచికారి చేయాలి.
- డ్రాగన్ ఫ్రూట్ తోటల్లో పూత కనిపించిన 30–35 రోజులకు మొక్కకు 100 గ్రా. నత్రజని, 100 గ్రా. భాస్వరం మరియు 75 గ్రా. పొటాష్‌నిచ్చే ఎరువులు వేసుకోవాలి.
- చామంతి మొక్కలు నాటిన నెల తర్వాత తలలు తుంచాలి. ఫెర్టిగేషన్ ద్వారా సిఫార్సు చేసిన మోతాదు ప్రకారం ఎరువులను అందించాలి. తెగుళ్లు రాకుండా ముందస్తు జాగ్రత్తగా వేపనూనె @ 4 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- బంతిలో తెగుళ్లు రాకుండా నివారించడానికి వేపనూనె 5 మి.లీ.@ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- పసుపు పంటలో ఎకరానికి 200 కిలోల వేపపిండి మరియు 50 కిలోల యూరియాను జూలై నెల రెండవ పక్షంలో వేసుకోవాలి.

# Sri Konda Laxman Telangana Horticultural University

Administrative office, Mulugu (V&M), Siddipet District - 502279, Telangana.




Attractive purple colour Brinjal variety - Shyamala



Workshop on NIRF ranking for Vice Chancellors of Telangana State Universities at SKLTGHU, Mulugu

## ఆగష్టు 2026 AUGUST

| Sun ఆది | Mon సోమ | Tue మంగళ | Wed బుధ | Thu గురు | Fri శుక్ర | Sat శని |
|---|---|---|---|---|---|---|
| 30 | 31 | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |

### SEPTEMBER 2026

| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | | | |

### HOLIDAYS

**General Holidays**

10 Bonalu
15 Independence Day
26 Eid-Milad-Un-Nabi

**Optional Holidays**

04 Arbayeen
15 Parsi New Year's Day
21 Varalakshmi Vratham
28 Sravana Purnima / Rakhi Purnima

## ఈ నెలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు

- వంకాయ, టమాట పంటల్లో పూతదశలో 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు సూక్ష్మపోషక మిశ్రమం 5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పూత రాలటం వారించేందుకు NAA 1 మి.లీ. ను 4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- 21-25 రోజుల వయసు గల క్యాబేజీ, కాలీఫ్లవర్ నారు, అదే విధంగా 40-45 రోజుల వయసు గల ఉల్లి నారు నాటుటకు అనువైన సమయం.
- కూరగాయ పంటలను ఆశించే ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బెండజిమ్ 12% + మ్యాంకోజెబ్ 63% WP మిశ్రమాన్ని లీటరు నీటికి 2 గ్రా. చొప్పున కలిపి పిచికారి చేయాలి.
- క్యారెట్, బీట్ రూట్ విత్తనాలు విత్తుటకు అనువైన కాలం.
- మామిడి బెరడు లోపల ఉన్న తేనెమంచు పురుగుల నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.4 మి. లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- జామ తోటల్లో పిండి నల్లి నివారణకు లీటరు నీటికి 1.5 గ్రాముల అసిఫేట్ 75% SP కలిపి పిచికారి చేయాలి.
- మామిడి, సపోట చెట్లలోఉన్న ఆకు గూళ్లను తీసివేయాలి.
- డ్రాగన్ ఫ్రూట్ పంటలో రసం పీల్చే పిండి నల్లి నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ పిచికారి చేయాలి.
- సీతాఫలం తోటల్లో ఒక్కొక్క చెట్టుకు 5 గ్రా. కార్బోఫ్యూరాన్ 3% గుళికలు వేసుకోవాలి. పిండి నల్లి నివారణకు మొక్క కాండానికి ఏదైనా చమురు పూసిన పాలిథీన్ షీట్ చుట్టాలి.
- చామంతి పంటలో పక్షం రోజుల వ్యవధిలో రెండు సార్లు సూక్ష్మ పోషక మిశ్రమాన్ని 5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- పసుపు పంటలో ఎకరానికి 50 కిలోల యురియా, 25 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ పై పాటుగా వేయాలి. ఈ నెల రెండవ పక్షంలో సూక్ష్మ పోషక మిశ్రమం లీటరు నీటికి 5 గ్రాములు కలిపి పిచికారి చేయాలి.
- పసుపు పంటలో దుంపకుళ్ళు / వేరుకుళ్ళు నివారణకు మెటలాక్సిల్ 4% + మ్యాంకోజెబ్ 64% WP మిశ్రమాన్ని లీటరు నీటికి 2.5 గ్రా. కలిపి నేలను తడపాలి.

# Sri Konda Laxman Telangana Horticultural University

Administrative office, Mulugu (V&M), Siddipet District - 502279, Telangana.



China aster cultivar - Local Pink suitable for loose flower cultivation




Release of souvenir on CLIMAHort - 2025

## సెప్టెంబర్ 2026 SEPTEMBER

| Sun ఆది | Mon సోమ | Tue మంగళ | Wed బుధ | Thu గురు | Fri శుక్ర | Sat శని |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | | | |

### OCTOBER 2026

| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 |

### HOLIDAYS

**General Holidays**

04 Sri Krishna Astami
14 Vinayaka Chavithi

**Optional Holidays**

23 Yaz Dahum Shareef

**Special days of University**

21 Sri Konda Laxman Bapuji Vardanthi
27 Sri Konda Laxman Bapuji Jayanthi

## ఈ నెలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు

- 30-35 రోజుల వయస్సు ఉన్న చైనా ఆస్టర్‌ను ప్రధానపొలంలో 30 X 30 సెం.మీ. దూరంలో నాటుకోవాలి.
- పూర్తిగా అభివృద్ధి చెందిన, విచ్చుకోని నేలసంపంగి మొగ్గలను తెల్లవారు జామున లేదా సాయంత్రం వేళల్లో కోయాలి.
- మామిడి, జామ తోటల్లో సూక్ష్మ పోషక మిశ్రమం లేదా ఫార్ములా - 4 ను లీటరు నీటికి 5 గ్రా. చొప్పున కలిపి చెట్టంతా తడిచేలా పిచికారి చేయాలి.
- ఉత్పాదకత లేని మామిడి తోటల్లో ఒక చదరపు మీటరుకు 3 మి. లీ. ప్యాక్లోబ్యూట్రాజోల్ (కల్తార్) చొప్పున నేలలో కలపాలి. అదే విధంగా, కల్తార్ వాడినప్పుడు రెండు రెట్లు అధికంగా సేంద్రియ ఎరువులు వేయాలి.
- జామ తోటల్లో పిండి పురుగు వంటి రసం పీల్చే పురుగులను నియంత్రించడానికి ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- సీతాఫలం తోటల్లో పండు ఈగ నివారణకు ఎకరానికి 10 చొప్పున లింగాకర్షక బుట్టలు అమార్చాలి.
- డ్రాగన్ ఫ్రూట్ పంటలో పక్షి కన్ను తెగులు నివారణకు లీటరు నీటికి 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపి పిచికారి చేయాలి.
- పసుపు పంటకు ఎకరానికి 50 కిలోల యురియా, 25 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ పైపాటుగా వేయాలి. సూక్ష్మ పోషక మిశ్రమం లీటరు నీటికి 5 గ్రా. చొప్పున కలిపి పిచికారి చేయాలి.
- పసుపు లో దుంప ఈగ ఆశించినట్లైతే కార్బోఫ్యూరాన్ 3G గుళికలు ఎకరానికి 5 కిలోలు లేదా ప్రొఫెనోఫాస్ 50% EC 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- పసుపు మరియు అల్లం లో దుంప ఈగ నివారణకు ప్రోఫెనోఫోస్ లేదా డైమిథోయేట్ 1.0 మి.లీ. లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళలో పోయాలి లేదా డ్రిప్ ద్వారా అందించాలి. అదే విదంగా, కార్బొఫ్యురాన్ గుళికలు 5-10 కేజీలు ఒక ఎకరాకు చల్లుకోవాలి.

# Sri Konda Laxman Telangana Horticultural University

Administrative office, Mulugu (V&M), Siddipet District - 502279, Telangana.



Leaf Curl Virus tolerant high yielding $F_1$ hybrid - Arka Tejasvi




Receiving best University Award from IIT, Bombay for FOSSEE-GIS awareness

## అక్టోబర్ 2026 OCTOBER

| Sun ఆది | Mon సోమ | Tue మంగళ | Wed బుధ | Thu గురు | Fri శుక్ర | Sat శని |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 |

### NOVEMBER 2026

| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| 29 | 30 | | | | | |

### HOLIDAYS

**General Holidays**

02 Mahatma Gandhi Jayanthi
18 Saddula Bathukamma
20 Vijaya Dasami/ Dushera
21 Following Day of Vijaya Dasami/ Dushera

**Optional Holidays**

19 Maharnavami
26 Birthday of Hzt. Syed Mohammed Juvanpuri Mahdi Ma'ud (A.S.)

## ఈ నెలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు

- మిరప పంటలో నల్ల తామర పురుగు ఉధృతి నవంబర్ నుండి జనవరి వరకు ఎక్కువగా ఉంటుంది. ముందస్తు చర్యగా అంతర పంటలుగా మిరప(10) : మొక్కజొన్న(3) : బొబ్బెర(1) నిష్పత్తిలో నాటుకుంటే తామర పురుగుల ఉధృతి తగ్గుతుంది. పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి. వేప నునెను వారానికి ఒకసారి 3 మి.లీ. లీటురు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.
- మిరప పంటలో రసంపీల్చే పురుగుల ఉధృతి తెలుసుకోవడానికి ఎకరానికి 35-40 నీలి రంగు జిగురు అట్టలను అమర్చుకోవాలి. అదే విధంగా, 10 రోజులకొకసారి మార్చుకోవాలి.
- మిరపలో నల్ల తామర పురుగు నివారణకు ఫ్లక్సమెటమైడ్ 10% w/w EC @ 160 మి.లీ., ఐసోసైక్లోసెరమ్ 18.1% w/w SC @ 120 మి.లీ. చొప్పున ఎకరానికి పిచికారి చేసుకోవాలి.
- రబీ కాయకూర పంటల్లో అధిక దిగుబడులు పొందేందుకు ఎకరానికి 6-8 టన్నుల పశువుల ఎరువు, సిఫారసు చేసిన రసాయన ఎరువులలో 50% నత్రజని, పోటాషియం మరియు మొత్తం భాస్వరం ఎరువులను ఆఖరిదుక్కిలో వేసుకోవాలి.
- సపోట తోటలకు నీటిని అందించాలి. పొటాషియం ఎరువులను వేసుకోవాలి. అదే విధంగా, ఆకు మచ్చ తెగులు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి చొప్పున పిచికారి చేయాలి.
- మామిడి తోటకు నీరు ఇవ్వడం ఆపాలి.
- జామ తోటల్లో పండు ఈగ నివారణ చర్యలల్లో భాగంగా ఎకరానికి 10 లింగాకర్షక బుట్టలు అమార్చాలి. రసం పీల్చే పురుగుల నివారణకు అసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- డ్రాగన్ ఫ్రూట్ పంటలో పక్షికన్ను మరియు గజ్జి తెగులు నివారణకు కార్బెండజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- చైనా ఆస్టర్ పంటలో రెమ్మలను గిల్లి వేయాలి. తరవాత నత్రజని ఎరువులను పైపాటుగా అందించాలి.
- గులాబి తోటలలో ఎండు పుల్లలను, రోగం సోకిన కొమ్మలను కత్తిరించాలి. 4-5 కొమ్మలు ఉండే విధంగా కత్తిరింపులు చేపట్టాలి.

# Sri Konda Laxman Telangana Horticultural University

Administrative office, Mulugu (V&M), Siddipet District - 502279, Telangana.



Orange fleshed sweet potato - Kiran



IV Intercollegiate sports, games,cultural & literary meet -2024-25

## నవంబర్ 2026 NOVEMBER

| Sun ఆది | Mon సోమ | Tue మంగళ | Wed బుధ | Thu గురు | Fri శుక్ర | Sat శని |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| 29 | 30 | | | | | |

### DECEMBER 2026

| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | 31 | | |

### HOLIDAYS

**General Holidays**

08 Deepavali
24 Karthika Purnima/ Guru Nanak's Birthday

**Optional Holidays**

08 Naraka Chathurdhi

## ఈ నెలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు

- చిలగడ దుంపలో ముక్కు పురుగు నివారణకు నాటేముందు తీగలను లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ 20% EC+ 2 గ్రా. కార్బెండజిమ్ 50% డబ్ల్యూ.పి. ద్రావణంలో ముంచి నాటాలి.
- ఫ్రెంచ్ చిక్కుడులో తుప్పు తెగులు నివారణకు మ్యాంకోజెబ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ఉల్లిపంటలో కనిపించే ఎండు తెగులు నివారణకు కార్బెండజిమ్ + మ్యాంకోజెబ్ 2 గ్రా. లేదా క్లోరోథాలోనిల్ 2.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వంగలో మొవ్వు మరియు కాయ తొలుచు పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5% SG 0.4 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. కూరగాయ నారు మడులలో రసం పీల్చే పురుగుల నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ 5% SC లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- క్యాబేజి, కాలీఫ్లవర్ పంటను ఆశించే రసం పీల్చు పురుగుల నివారణకు పసుపు రంగు జిగురు అట్టలు అమర్చాలి. ఫిప్రొనిల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- చామగడ్డ పంటను ఆశించే పేనుబంక నివారణకు ఫిప్రొనిల్ 5% SC 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కంద పంటలో కోతకు నెల రోజుల ముందు లీటరు నీటికి 5 గ్రాములు సల్ఫేట్ ఆఫ్ పొటాష్ కలిపి పిచికారి చేయాలి.
- మామిడి తోటల్లో పొటాషియం నైట్రేట్ (13-0-45) @10 గ్రాములు లీటరు కలిపి పిచికారి చేయాలి.
- నిమ్మ పంటలో 2 అడుగుల ఎత్తు వరకు ప్రధాన కాండంపై ఎటువంటి కొమ్మలు అభివృద్ధి చెందకుండా చూసుకోవాలి. అదే విధంగా, బూడిద తెగులు నివారణకు డైకోఫోల్ @ 3 మి.లీ. లేదా తడి గంధకం (80% WP) @ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- బత్తాయి మరియు నిమ్మ తోటల్లో పిందె రాలటం అరికట్టేందుకు 1 మి.లీ. ప్లానోఫిక్స్ 4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- జామ లో పిండి పురుగు నివారణకు ఎసిఫేట్ 75% SC 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

# Sri Konda Laxman Telangana Horticultural University

Administrative office, Mulugu (V&M), Siddipet District - 502279, Telangana.



Oil Palm with fresh fruit bunches



Participation of Hon'ble Vice Chancellor of SKLTGHU in Telangana Rising Global Summit - 2025

## డిసెంబర్ 2026 DECEMBER

| Sun ఆది | Mon సోమ | Tue మంగళ | Wed బుధ | Thu గురు | Fri శుక్ర | Sat శని |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | 31 | | |

### JANUARY 2027

| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
|---|---|---|---|---|---|---|
| 31 | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |

### HOLIDAYS

**General Holidays**

25 Christmas

26 Following Day of Christmas (Boxing Day)

**Optional Holidays**

24 Christmas Eve

26 Birthday of Hazrath Ali

**Special days of University**

23 SKLTGHU Foundation Day

## ఈ నెలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు

- పామాయిల్ తోటల్లో కొమ్ము పురుగు నివారణకు 20 గ్రా. నాఫ్తలీన్ గోలీలను రంధ్రాలు గల పాలథీన్ కవర్‌లలో ఉంచి మొవ్వ భాగంలో పెట్టాలి.
- పెద్ద పామాయిల్ తోటలకు ఎకరానికి 5 కిలోల యూరియా, 3 కిలోల డి ఎ పి మరియు 5 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ లను ఫర్టిగేషన్ ద్వారా అందించాలి.
- జామ తోటల్లో అమర్చిన లింగాకర్షక బుట్టలలో ల్యూర్లను మార్చాలి. అదే విధంగా, పిండిపురుగు నివారణకు 25-30 సెం.మీ. మందం ఆల్కథీన్ షీట్ కాండం చుట్టూ చుట్టాలి. దానికి కందెన పూయాలి.
- నిమ్మపంటలో సూక్ష్మ ధాతు పోషక లోపాలను గమనించినట్లయితే సూక్ష్మపోషక మిశ్రమం 5 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- బత్తాయి పంటలో బూడిద తెగులు మరియు దోమల నివారణకు నీటిలో కరిగే గంధకం (80% WP) 3 గ్రా. మరియు ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- బత్తాయి పంటలో పైపాటుగా ఒక్కో మొక్కకు 50 గ్రా. యూరియా, 125 గ్రా. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 40 గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలి.
- మునగ తోటలను ఆశించే ఆకుతినే పురుగుల నివారణకు అంతరకృషి చర్యలు చేపట్టాలి. 10 లీటర్ల నీటికి 3 మి. లీ. చొప్పున క్లోరాంత్రానిలిప్రోల్ 18.5 % పిచికారి చేయాలి.
- కాయగూర పంటలను ఆశించే బూడిద తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రా. లేదా డైనోకాప్ 1 మి.లీ. లేదా హెక్సాకొనాజోల్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- గుమ్మడి పంట సాగులో విత్తనాలను డిసెంబర్ రెండవ పక్షంలో విత్తుకోవాలి.
- మల్లెలో కొమ్మ కత్తిరింపులకు వారం రోజుల ముందు మొక్కలను నీటి ఎద్దడికి గురిచేసి, కత్తిరింపులు చేపట్టాలి. ఆ తరువాత సిఫార్సు చేసిన ఎరువులను వేసి నీరందించాలి.